JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి | ఆదివారం 10-08-2025
Medchal - Malkajgiri | Sunrday 10-08-2025

jayabherinews

సంపుటి : 02 | సంచిక : 77 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 77 | Pages : 8 | ₹: 5

ఇన్నాళ్లకు రాజమౌళి నుంచి అప్‌డేట్ రావడంతో మహేష్ అభిమానులంతా సంబరపడిపోతున్నారు. పోస్ట్ చేసిన క్షణాల్లోనే ఈ హ్యాష్‌ట్యాగ్ ఎక్స్‌లో ట్రెండింగ్‌గా మారింది. ఇదిలావుంటే.. రాజమౌళి పోస్ట్‌పై తాజాగా మహేష్ కూడా స్పందించారు. ‘‘SSMB29’లో నా లుక్ కోసం మీలాగే నేను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. నవంబర్‌లో మీతోపాటు నేనూ ఎంజాయ్ చేస్తా.’ అంటూ పోస్ట్ చేశారు. ఈ సినిమా తదుపరి షెడ్యూల్ దక్షిణాఫ్రికాలో జరుగనున్నది. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్న విషయం తెలిసిందే.





# గిరిజనులతో మమేకం.. అరకు కాఫీతో ఉల్లాసం..!

**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పాడేరు ఏజెన్సీలో గిరిజనులతో కలిసి ఉల్లాసంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఏజెన్సీకి వెళ్లిన బాబు రోజంతా అడవిలో కలియ తిరుగుతూ ఆదివాసీలతో గడిపారు. ఈ సందర్భంగా వారి జీవన స్థితిగతుల్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడే అరకు కాఫీ తాగారు.**

## ■ అడవిలో రోజంతా చంద్రబాబు

జయభేరి, పాడేరు :

ఉదయం పాడేరు మండలం, వంజంగిలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం చంద్రబాబుకు జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడేరు మండలం వంజంగిలో వనదేవత మోదకొండమ్మను ఆయన దర్శించుకున్నారు.
అనంతరం గ్రామంలోని కాఫీ ప్లాంటేషన్లోని తోటలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో చంద్రబాబు మాట్లాడారు. ప్రజావేదిక వద్ద గిరిజన ప్రాంతంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే గిరిజన ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను పరిశీలించారు. గిరిజన ఉత్పత్తులకు సంబంధించిన లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉత్పత్తుల విక్రయాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు.
గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ జరిగేలా చూడాలన్నారు. గిరిజన ఉత్పత్తులకు సంబంధించి మరింత మార్కెటింగ్ వచ్చేలా ప్రముఖ కంపెనీల భాగస్వామ్యం కల్పించేలా చేసే అంశంపై ఆలోచన చేయాలని చెప్పారు. ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహమివ్వాలని చంద్రబాబు సూచించారు. అలాగే గంజాయి సాగు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారుల్ని అడిగారు. త్వరలోనే జీరో గంజా ప్రాంతంగా ప్రకటిస్తామని వారు తెలిపారు.
సెరీకల్చర్ ద్వారా వచ్చిన పట్టుదారాలతో నేసిన వస్త్రాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు. నిఫ్ట్ వంటి సంస్థలతో కలిసి పని చేయడం ద్వారా ఏజెన్సీలో నేసిన వస్త్రాలకు మంచి డిమాండ్ వచ్చేలా చేయవచ్చని సూచించారు.
ఏజెన్సీలో నేసిన వస్త్రాల మార్కెటింగ్ కోసం మంచి భాగస్వాములను అన్వేషించాలని సీఎం ఆదేశించారు. ఏజెన్సీలో నేసిన ఓ చీరను కొనుగోలు చేశారు. స్టాల్లో డ్వాక్రా మహిళ ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్ సందర్శించి కాఫీ సేవించారు. అలాగే ఆమెకు ఆదాయం ఎంత వస్తుందని అడిగిన ముఖ్యమంత్రి.. కుకీస్, మిల్లెట్ బిస్కట్లు, స్థానికంగా లభించే ముడిసరుకుతో చాక్లెట్ల తయారీ మీద కూడా దృష్టి సారించాలన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులకు ఎన్టీపీసీ గ్రీన్ సిగ్నల్



## ■ రూ.80 వేల కోట్లతో పెట్టుబడులు

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రానికి ఎనర్జీ రంగంలో మరో గుడ్ న్యూస్ అందింది. దేశంలోనే అగ్రగామి విద్యుత్ ఉత్పత్తి సంస్థ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (NTPC) రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సిద్ధమైంది. సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో భవిష్యత్ ప్రణాళికలను, పెట్టుబడుల వివరాలను సీఎం ముందు వివరించారు. రూ.80,000 కోట్ల పెట్టుబడి.. కాగా రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఎన్టీపీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు ద్వారా సుమారు 6,700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్లాన్ చేస్తున్నారు. ఫ్లోటింగ్ సోలార్ టెక్నాలజీ ద్వారా భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని స్పష్టం చేస్తున్నారు. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణ, నీటి ఆవిరి తగ్గింపు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెబుతున్నారు. పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ప్రాజెక్టులకు అనువైన వనరులని, వాటి వినియోగం ద్వారా రాష్ట్ర శక్తి ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తెలంగాణలో విద్యుత్ అవసరాల ఎక్కువ భాగం థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా తీరుతోంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల రూపంలో ఈ పెట్టుబడులు రాష్ట్రానికి కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, అవసరమైన అనుమతులు, వనరులు, మౌలిక సదుపాయాలు అందించడంలో ఎటువంటి వెనుకంజ ఉండదని సీఎం హామీ ఇచ్చారు.

# అన్నకు దూరంగా కవిత



జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 9 :

తెలంగాణలో సంబరంగా రాఖీ వేడుకలు జరుగతున్నాయి. చాలా మంది నేతలకు అక్కచెల్లెమ్మలు రాఖీలు కడుతున్నారు. కానీ యావత్ మీడియా ఆసక్తి మాత్రం ఇద్దరిపై ఉంది. వాళ్లే కేటీఆర్, కవిత. ఇద్దరి మధ్య రాజకీయ విభేదాలు ఉన్నాయని ప్రచారం జరుగుతూ వచ్చింది. అయితే కేసీఆర్ కుటుంబంలో అలాంటి విభేదాలకు తావులేదని బీఆర్ఎస్ కవర్ చేస్తూ వచ్చింది. మొన్న కేటీఆర్‌కు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే శుభాకాంక్షలు చెప్పిన కవిత... రక్షాబంధన్ రోజు రాఖీ కడతారా లేదా అనేది చాలా మందికి అనుమానం. కానీ ఇంత వరకు ఒకరినొకరు విష్ చేసుకోవడం కానీ రాఖీ కట్టించుకున్న ఫొటోలు, వీడియోలు కానీ బయటకు రాలేదు. కవిత రాఖీకి కేటీఆర్ దూరంగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో ఉన్నట్టు సన్నిహితులు చెబుతున్నారు. ఎమ్మెల్యేల అనర్హత కేసుతోపాటు ఎమ్మెల్సీలపై కూడా అనర్హత వేటు వేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తుంది. ఆ కేసు విషయంలోనే న్యాయవాదులతో చర్చలు జరపడానికి ఢిల్లీ వెళ్లినట్టు చెబుతున్నారు. ఇది సందర్భం కాదు కదా అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కవిత రాఖీకి కేటీఆర్ కావాలనే దూరంగా ఉన్నారని ఆమె వర్గీయులు ఆరోపిస్తున్నారు. రాజకీయాల్లో

...మిగతాది 2 లో



# టెస్లా సెకండ్ షోరూమ్

జయభేరి, ముంబై, ఆగస్టు 9:

ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా, భారత మార్కెట్‌లో తన కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తోంది. ముంబైలో తొలి షోరూమ్‌ను ప్రారంభించి నెల తిరగకముందే, దేశ రాజధాని ఢిల్లీలో రెండో షోరూమ్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది.

...మిగతాది 2 లో



# రాజకీయాలకు గుడ్ బై

## ■ రాజకీయాలకు సెలవు ఇవ్వబోతున్నా మాజీ మంత్రి మల్లారెడ్డి

జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 9 :

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసం బోయిన్ పల్లిలో రాఖీ పండగ వేడుకలు ఘనంగా జరిగాయి. తన సోదర సోదరిమణులతో ఇల్లంత సందడిగా మారింది. ప్రతి సంవత్సరం అన్న దమ్ములకు రాఖీ కట్టడం సంతోషంగా ఉంటుందని మల్లారెడ్డి అక్క చెల్లెలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మల్లారెడ్డి మాట్లాడుతూ... రాఖీ పండగ తన జీవితం లో ఎంతో ప్రత్యేకమని, రాఖీ పండగ రోజే తన తొలి ఇంజనీరింగ్ కాలేజిని ప్రారంభించి పాల మల్లారెడ్డి కాస్తా విద్యావేత్తగా మారానని, ఇపుడు అంచెలంచెలుగా ఎదిగి డీమ్డ్ యూనివర్సిటీ స్థాపించే స్థాయికి వెళ్లానని మల్లారెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా డీమ్డ్ యూనివర్శిటీలు స్థాపించి పేద ప్రజలకు విద్య వైద్యం ను అందించే దిశగా

...మిగతాది 2 లో




# మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష.. మా దోపిడీకి మీరు రక్ష:

# దేశవ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్



జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 9 :

రక్షా బంధన్ పండుగను ఈ శనివారం (ఆగస్టు 9) దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమను ప్రతిబింబించే ఈ పండుగ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా దేశంలోని అనేక మంది ప్రముఖులు దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భగవత్‌కు పలువురు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.రక్షా బంధన్ సందర్భంగా, నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధాన

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## అన్నకు దూరంగా కవిత

యాక్టివ్ అయిన తర్వాత ఇలా కవితతో కేటీఆర్ రాఖీ కట్టించుకోకపోవడం ఇది సెకండ్ టైం. గతంలో ఆమె జైల్లో ఉన్నప్పుడు కూడా రాఖీ కట్టించుకోలేదు. ఆ సందర్భంగా ఎమోషనల్ ట్వీట్ చేశారు. జైల్లో ఉన్న కారణంగా రాఖీ కట్టలేకపోవచ్చేమో కానీ కష్ట సుఖాల్లో వెన్నంటే ఉంటాను అంటూ అప్పట్లో భావోద్వేగమైన ట్వీట్ చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌లో కవిత ఉన్నారు.కేటీఆర్ ఢిల్లీలో ఉన్నారు. రాఖీ కూడా కట్టించుకోలేదు. సాధారణంగా అందరికీ చెప్పినట్టుగానే రాఖీ శుభాకాంక్షలు చెబుతూ కవిత ట్వీట్ చేశారు. కేటీఆర్ మాత్రం ఈ ఉదయం నుంచి ఎక్స్‌లో ఎలాంటి పోస్ట్‌లు చేయలేదు. దీంతో కవిత పోస్టు కింద అభిమానులు చాలా ప్రశ్నలు అడుగుతున్నారు. కేటీఆర్‌కు రాఖీ కట్టారా లేదా కడతారా అని ప్రశ్నిస్తున్నారు. రాజకీయ విభేదాల నేపథ్యంలో అన్న కేటీఆర్‌కు రాఖీ కడతారా అని గతంలో ఓ మీడియా ఇంటర్వ్యూలో అడిగింతే రాజకీయా రాజీకయాలేనని రాఖీ రాఖీయే అన్నారు. కచ్చితంగా అందుబాటులో ఉంటే కడతానంటూ చెప్పుకొచ్చారు కవిత. కానీ కేటీఆర్ మాత్రం అందుబాటులో లేకుండా ఢిల్లీ వెళ్లిపోయారని కవిత వర్గీయులు చెబుతున్నారు. చాలా కాలంగా పార్టీలో తనపై కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్‌కు దూరంగా ఉంటూ వచ్చారు కవిత. అయితే నేరుగా ఎక్కడా అన్నపై ఎలాంటి ఆరోపణలు చేయలేదు. తనకు పార్టీలో అన్యాయం జరుగుతోందని గళమెత్తారు. ఇప్పటికి కూడా కేసీఆర్ నాయకత్వానికి జై కొడుతున్న కవిత అన్న నాయకత్వంపై నోరు విప్పడం లేదు. దీంతో కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరిగిందని గుసగసలు వినిపించాయి. ఇప్పుడు రాఖీ పండగతో అవి గుసగుసలు కాదు నిజమే అనే క్లారిటీ వచ్చిందని అంటున్నారు పొలిటికల్ విశ్లేషకులు.

## దేశవ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్

కార్యాలయంలో ప్రాంతీయ టిబెటన్ మహిళా సంఘం, భారత్ టిబెట్ సహకార వేదిక సోదరీమణులు RSS చీఫ్ మోహన్ భగవత్‌కు రాఖీ కట్టారు. ఆయనకు ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ సేవిక సమితి సోదరీమణులు, మహల్ ప్రాంగణ నివాసితులు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా, ఆర్ఎస్ఎస్ చీఫ్, ఆర్ఎస్ఎస్ లోని అనేక మంది ముఖ్యులకు భారత్ టిబెట్ సహయోగ్ ఉద్యమ మహిళా కార్యకర్తలు రాఖీలు కడుతున్నారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ మహిళలకు స్వీట్లు బహుకరించారు.అంతకుముందు, ఢిల్లీలోని 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధానమంత్రి నివాసంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాఖీ కట్టి, ఆయనకు దీర్ఘాయుష్షును ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ సమయంలో, ప్రధానమంత్రి మోదీ కూడా విద్యార్థులందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించి, వారితో సమయం గడిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X'లో ఒక పోస్ట్ ద్వారా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'రక్షా బంధన్ సందర్భంగా దేశవాసులందరికీ శుభాకాంక్షలు' అని ఆయన రాశారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసం పౌర్ణమి రోజున అన్నదమ్ముల ప్రేమ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ రోజున, సోదరీమణులు తమ సోదరుల మణికట్టుపై రక్ష సూత్రాన్ని కడతారు. ఈ పండుగ భారతీయ సంస్కృతిలో అంతర్భాగం మరియు మతపరమైన మరియు పౌరాణిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. రక్షా బంధన్ పండుగ సారాంశం ఏమిటంటే, తమ సోదరుల దీర్ఘాయుష్షు, ఆనందం కోసం సోదరీమణుల ప్రార్థనలు చేస్తారు. తమ సోదరీమణులను రక్షించడానికి సోదరుల వాగ్దానం చేస్తారు. ఈ సంవత్సరం ఈ పండుగ సంబంధాలకు మాత్రమే కాకుండా, దేశం, సమాజం పట్ల బాధ్యత బంధానికి కూడా చిహ్నంగా మారింది.

**రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు: పవన్ కల్యాణ్**

రాఖీ పండుగ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు మధ్య అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర్ణమి అని ఆయన చెప్పారు. రాఖీ అంటే కేవలం ఒక దారం కాదని... అది మన మధ్య అనుబంధాలకు భావోద్వేగాల సంకేతమని పేర్కొన్నారు. మహిళలకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను ఇస్తోందని పవన్ తెలిపారు. తల్లికి వందనం, దీపం 2 పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రజాజీవితంలో తాను వేసే అడుగుల్లో ఆడపడుచులకు ఎప్పుడూ అండగా నిలుస్తానని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ మహిళల అభివృద్ధి కోసం ఆలోచిస్తుంటానని చెప్పారు.

## రాజకీయాలకు గుడ్ బై

కృషి చేస్తున్నాని అన్నారు. ఈ రాఖీ పండగ రోజున అందరికి అందుబాటులో ఉండే విధంగా వన్ హెల్త్ పేరిట మెడికల్ షాప్ లు ప్రారంభిస్తున్నామని, వీటిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని ఆయన తెలిపారు. మల్లారెడ్డి ఆసుపత్రి లో కేసీఆర్ కిట్ తరహా CMR ఫండ్, మల్లారెడ్డి కిట్ ను అందిస్తున్నట్టు మల్లారెడ్డి తెలిపారు. 108 తరహాలో త్వరలో వన్ హెల్త్ పేరిట 100 అంబులెన్స్ లను ప్రారంభించి ఎమర్జెన్సీ సర్వీసులను అందించనున్నట్లు మల్లారెడ్డి తెలిపారు... ఈ సందర్భంగా మల్లారెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పూర్ణిమ శుభాకాంక్షలు తెలిపారు.
బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ వైపా, టీడీపీ వైపా, బీఆర్ఎస్ వైపా అనేది కాదని... ప్రస్తుతం తాను బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానని... వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకునే ఆలోచనలో ఉన్నానని చెప్పారు. తనకు 73 సంవత్సరాలు వచ్చాయని... ఈ వయసులో ఏవైపూ చూడాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని... ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పారు. ఆ తర్వాత రాజకీయం వద్దనుకుంటున్నానని... ప్రజలకు సేవ చేస్తూ కాలేజీలు, యూనివర్శిటీలు నడిపిద్దామనుకుంటున్నానని తెలిపారు. హైదరాబాద్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## టెస్లా సెకండ్ షోరూమ్

ఆగస్టు 11న ఈ కొత్త టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు కంపెనీ అధికారికంగా ప్రకటించింది.ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్)లో, "ఢిల్లీకి వచ్చేస్తున్నాం వేచి చూడండి" అంటూ ఒక గ్రాఫిక్‌తో కూడిన పోస్ట్‌ను టెస్లా పంచుకుంది. ఢిల్లీలోని అత్యంత ఖరీదైన ఏరోసిటీ ప్రాంతంలో ఉన్న వరల్డ్‌మార్క్ 3 కాంప్లెక్స్‌లో ఈ కొత్త షోరూమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. గత నెల ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ)లో టెస్లా తన మొదటి షోరూమ్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమానికి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ హాజరయ్యారు. ఆ సందర్భంగా, టెస్లా తన మిడ్‌సైజ్ ఎస్‌యూవీ 'మోడల్ వై' కారును భారత మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీని ప్రారంభ ధర సుమారు రూ. 60 లక్షలుగా ఉంది. ఈ ఏడాది మూడో త్రైమాసికం నుంచి మోడల్ వై డెలివరీలు ప్రారంభమవుతాయని కంపెనీ తెలిపింది.టెస్లా మోడల్ వై రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది. స్టాండర్డ్ రియర్‌వీల్ డ్రైవ్ వేరియంట్ 60 kWh బ్యాటరీతో ఒక్కసారి ఛార్జ్ చేస్తే 500 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ఇక లాంగ్‌రేంజ్ వేరియంట్ 75 kWh బ్యాటరీతో 622 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. తొలి దశలో ముంబై, పుణె, ఢిల్లీ, గురుగ్రామ్ నగరాల్లోని వినియోగదారులకు డెలివరీలలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఫ్లాట్‌బెడ్ ట్రక్కుల ద్వారా నేరుగా వినియోగదారుల ఇంటికే కార్లను డెలివరీ చేయనున్నారు.అంతేకాకుండా, తన వెబ్‌సైట్‌లో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వాహన రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయాన్ని కూడా టెస్లా కల్పించింది. ఇక రూ. 6 లక్షల అదనపు ధరతో లభించే ఫుల్ సెల్ఫ్‌డ్రైవింగ్ (ఎఫ్ఎస్‌డీ) ఫీచర్‌ను మాత్రం భవిష్యత్తులో అందుబాటులోకి తీసుకురానున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

## బెయిల్ పై వినూత విడుదల

✍ జయభేరి, చెన్నై :

చిత్తూరు శ్రీకాళహస్తిలో సంచలనం సృష్టించిన డ్రైవరు రాయుడు హత్య కేసులో జనసేన మాజీ నేత వినుత కోటకు ఈ నెల 6న చెన్నై హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో వినుత కోట మూడవ నింది తురాలిగా ఉంది. జూలై 7న శ్రీనివాసులు అలియాస్ రాయుడు అనే తన డ్రైవరును వినుత కోట దంపతులు హత్య చేశారనే అభియోగంపై తమిళనాడు పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.ఈ కేసులో ఇప్పటి వరకు వినుతకు మాత్రమే న్యాయస్థానం వారు బెయిల్ మంజూరు చేశారు. విడుదలైన వినుత కోట అక్కడే పోలీసు స్టేషన్ రోజూ సంతకాలు చేయాల్సి ఉంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వినుత కోట చెన్నైలోనే పోలీసు స్టేషనులో సంతకాలు చేయాల్సి ఉంటుంది.

# మోడీ రాజీపడ్డారా..?

మోడీ దౌత్య నీతిపై ప్రతిపక్షాల అవహేళనలు చేస్తున్నారు. ట్రంప్ ను వాటేసుకున్నాడు.. కౌగిలించుకున్నాడు. ఇండియాకు తీసుకొచ్చి సన్మానం చేశాడు. బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకున్నాడు. మరి ఇవన్నీ ట్రంప్ విషయంలో చేస్తే.. మోడీకి ట్రంప్ నుంచి మంచి శాస్తి జరిగిందని ప్రతిపక్ష నేతల చేస్తున్నారు. వాళ్లు చెప్పిన వరకూ నిజం. ఇది నిజమే..కానీ ట్రంప్ తోనే కాదు.. అమెరికాలోని అన్ని పార్టీల నేతలతోనూ మోడీ ఇలానే ప్రవర్తిస్తారు. బ్రిటన్ ప్రధానితోనూ, కెనడా ప్రధాని, ఆస్ట్రేలియా ప్రధానితోనూ అంతే స్నేహంగా మోడీ మెలుగుతారు.ఒబామాతో, బైడెన్ తోనూ మోడీ స్నేహం ఒకేలా ఉంటుంది.

మోడీ దౌత్యనీతిలో ప్రధాన అంశం 'వ్యక్తిగత సంబంధాలు'.. ఇది కొన్ని సార్లు ఉపయోగపడుతాయి.. మరికొన్ని సార్లు ఉపయోగపడవు. ఖతార్ లో భారతీయులకు ఉరిశిక్ష పడితే ఆ దేశాన్ని ఒప్పించి విముక్తి చేసిన ఘనత మోడీ. ఉక్రెయిన్ తో రష్యా యుద్ధంలో ఒకరోజు యుద్ధం ఆపించి భారతీయులను ఆ దేశం నుంచి తీసుకొచ్చిన ఘనత మోడీది. మోడీ వ్యక్తిగత సంబంధాలు ఉపయోగపడ్డాయి. పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి ఆయన ఇంటికి పిలవకుండానే వెళ్లాడు. పాక్ దాడి చేస్తే యుద్ధం చేస్తున్నారు. కఠినంగా వ్యవహరిస్తున్నారు. జీ జిన్ పింగ్ భారత్ వచ్చారు. చైనాకు మోడీ వెళ్లారు. కానీ చైనా సైనికులు మనపై దాడి చేస్తే మోడీ రాజీపడలేదు. ట్రంప్ మోడీకి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. రైతులకే భారత్ తొలి ప్రాధాన్యం ఇస్తుంది. మత్స్యకారులు, పశువు పోషకులు విషయంలో కూడా మేము రాజీపడం. దీనికి నేను వ్యక్తిగతంగా మూల్యం చెల్లించాల్సి రావచ్చు. దానికి సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యలు చేశారు.భారత్ పై కొద్ది రోజులుగా డోనాల్డ్ ట్రంప్ విషం కక్కుతూనే ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా 50% సుంకం విధించేశాడు. ప్రధానంగా రష్యాతో చమురు కొనుగోలుతో పాటు యూఎస్ నుంచి డైరీ ప్రోడక్టు దిగుమతికి నో చెప్పడమే కూడా కారణమని తెలుస్తోంది. 8 కోట్ల మందికి పైగా రైతులు భారత్‌తో పాల ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నారు. ఈ నేపథ్యంలో యుఎస్ నుంచి కూడా ఉత్పత్తులను మనం దిగుమతులు చేసుకుంటే భారత రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒకవేళ యుఎస్ ప్రొడక్ట్స్ వస్తే ఏటా సుమారు లక్షల కోట్ల రూపాయలు దేశ ఆదాయాన్ని కూడా కోల్పోతామని అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే భారత్ నో చెప్పగా ట్రేడ్ డీల్ ఆగిపోయినట్లు కూడా సమాచారం.మెరికా నుంచి ఈ పాల ఉత్పత్తులను దిగుమతులు చేసుకోవడం కూడా మతపరంగా ఒక సున్నితమైన అంశం. మన దేశంలో ఆవుకు గడ్డి ఆహారంగా పెడతారు. కానీ అమెరికా ఆవులకు మాంసం ,మాంస ఉత్పత్తులను ఆహారంగా వేస్తారు. ఇలా చేయడం వల్ల మతపరంగా సున్నితమైన అంశం. ఎన్నో డిమాండ్ల నేపథ్యంలో భారతీ దీన్ని వ్యతిరేకించింది. ఇది స్థానిక రైతులకు కూడా జీవనోపాధి ప్రమాదంలో పడేస్తుంది. ఇప్పటికే రైతులు ఆదాయాలు తక్కువ. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సమ్మాన్ నిధి యోజన ద్వారా ప్రతి ఏటా ఆరువేల రూపాయలు కూడా రైతుల కోసం డైరెక్ట్ బెనిఫిట్రస్ జమ చేస్తున్నారు. అంతేకాదు ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన ద్వారా కూడా నీటిపారుదల సమస్యను పరిష్కరించింది. చిన్న రైతుల వ్యవస్థీకృత



భారత్ శాంతివైపు ఉందన్న స్థిర వైఖరిని ఈ సందర్భంగా మోడీ పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే.. భారత్‌పై అమెరికా విధించిన టారిఫ్‌లకు ప్రతిస్పందనగా కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేయాలని నిర్ణయించారు.

శక్తి పెరిగింది. ప్రాసెసింగ్ యూనిట్ లో నిల్వాల కూడా వేగవంతం చేసింది.ఎంఎస్ స్వామినాథన్ వార్షికోత్సవాలు ఢిల్లీలో జరుగుతున్నాయి. భారతరత్న, ఫాదర్ ఆఫ్ గ్రీన్ రివల్యూషన్ ఎంఎస్ స్వామినాథన్ మూడు పదుల వయసులోనే దేశ భవితవ్యాన్నే మార్చారు. కరువు భారీ నుంచి రక్షించారు. యూఎస్, మెక్సికో, జపాన్ శాస్త్రవేత్తలతో కలిసి వరి, గోధుమ వంగడాలపై పరిశోధనలు చేసి ఎంతో గాను ఉపయోగపడ్డారు. భారత్ వెనక్కి తిరిగి చూడలేని స్థితిలో ఇప్పుడు ఉందంటే అయిన పాత్ర కీలకం. భారత్ ఇప్పుడు ఆహార ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. అమెరికాతో వివాదం నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోడీ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. 23వ రష్యా భారత్ వార్షిక సదస్సుకు రావాలని పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధంపై తాజా పరిణామాలను మోడీకి పుతిన్ వివరించారు. వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు మోడీ సూచించారు. భారత్ శాంతివైపు ఉందన్న స్థిర వైఖరిని ఈ సందర్భంగా మోడీ పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే.. భారత్‌పై అమెరికా విధించిన టారిఫ్‌లకు ప్రతిస్పందనగా కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేయాలని నిర్ణయించారు. అంతేకాదు.. ఇప్పటికే ఫిక్స్ అయినా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికా పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు. తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఇండియాకు ఆహ్వానించారు. దీనిపై ట్రంప్ ఎలా స్పందిస్తారో అని ఆసక్తి నెలకొంది.దేశ ప్రజలను ఎక్కడ తాకట్టు పెట్టడం లేదు.

# మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష..
# మా దోపిడీకి మీరు రక్ష:

- ఇదీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరు.?
- అందుకే అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోవడం లేదు.
- విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు?
- పెద్ద ఎత్తున వాటా ముట్టినందునే దీనిపై కాంగ్రెస్ నోరు మెదపడం లేదా..
- ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విచారణపై మాకు నమ్మకం లేదు.
- జడ్జీలను, సీఎం, కేంద్ర అధికారులను పిలిచి విచారించే స్థాయి సిట్ కు లేదు
- సీబీఐ విచారణ కోరడానికి అనేక కారణాలున్నాయి.
- కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే అవకాశమే ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది
- కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు..
- ఫోన్ ట్యాపింగ్ పై కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా?
- ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నేను దేవుడి సాక్షిగా ప్రమాణం చేసేందుకు సిద్ధం
- దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి.
- కేటీఆర్ లెక్క కొంపలు ముంచే తెలివి నాకు లేదు
- ఎస్ఐబీని నీచమైన పనులకు వాడుకున్న దుర్మార్గులా మాకు చెప్పేది?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి
- కవితకు కూడా నోటీసులిచ్చి ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరపాలి.
- ఫోన్ ట్యాపింగ్ కాలేదని హరీష్ రావు ప్రమాణం చేయగలరా?



- కుటుంబ సభ్యులు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

✍ జయభేరి, కరీంనగర్ :

రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష..మా దోపిడీకి మీరు రక్ష. అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్షా' బంధమే కారణమని ఎద్దేవా చేశారు.
కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్ లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున వాటాలు ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ములేకు చేసిన తప్పులు, పాపాల నుండి తప్పించుకునేందుకు లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను "ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మావద్ద సమాచారముంది. ఆధారాలున్నాయి. ఇదే విషయంపై ఏ గుడికైనా కుటుంబ సభ్యులతో కలిసి వస్తా. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా. అదే సమయంలో నువ్వు కూడా నీ భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని వాళ్లందరితో కలిసి ప్రమాణం చేస్తావా?' అని సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్ కు స్పందించాలని అన్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లోని తన నివాసంలో బండి సంజయ్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానామిచ్చారు. ఏమన్నారంటే.. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు. ఈ దేశ, ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ నాకు నువ్వు రక్ష, నేను నీకు రక్ష అని చెప్పేలా జరుపుకునే పండుగ. ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని కోరుకుంటున్నా. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చాలా విచిత్రమైన పరిస్థితులులున్నాయి. మీ అవినీతికి మేం రక్ష..మా దోపిడీకి మీరు రక్ష' అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కలిసి దోచుకుంటున్నాయి. అందుకే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుంటే నిలదీయకుండా బీఆర్ఎస్ రక్షణ కవచంగా నిలిచింది. ఈ పార్టీల సంగతి ప్రజలు అర్థం చేసుకోవాలి. అట్లాగే ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీష్‌రావును ప్రమాణం చేయమనండి చూద్దాం. కేసీఆర్ అరాచకాలవల్ల ఆనాడు రాష్ట్రంలోని సామాన్య ప్రజలు కూడా ఒకరికొకరు వాట్సాప్, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే వాళ్లంటే పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోవచ్చు.

# హక్కుల కోసం ఒక్కటై పోరాడుదాం

- జై ఆదివాసీ నినాదాలతో హోరేతిన్నారు
- ఆదివాసీ చట్టాలు అమలు చేయకపోతే స్వయం పాలన ప్రకటించు కుంటాం
- నేటికీ విద్య, వైద్యం ఉపాధి లకు నోచుకోవడం లేదన్న ఆదివాసీ నాయకులు
- ఖనిజా సంపద కోసమే ఆదివాసీలపై దాడులు
- ఆదివాసీల పైన రాజ్య హింస పెరుగుతోంది
- ప్యూడలిజం, పాసిజం ఆదివాసీల పైన పెరుగుతోంది
- గూడెల నుండీ వేలాదిగా తరలి వచ్చిన ఆదివాసీలు
- సహజ వనరులను కొల్లగొడితే ఊరుకునేది లేదన్న ఆదివాసీలు
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల తమ వైఖరి మార్చు కోవాలన్న ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ



**జయభేరి, వెంకటాపురం, ఆగస్టు 9 :**

శరవేగంగా అంతరించి పోతున్న మూల వాసుల పట్ల ఐక్య రాజ్య సమితి ఆందోళన చెందిదని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు. ఆదివాసీ జాక్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో బోడెబోయిన జయరాం అధ్యక్షతన ఆగష్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా ఆదివాసీ నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కొబ్బరి కాయలు కొట్టినారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల తిరుపతి రావు ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆదివాసీ జెండా ఆవిష్కరణ చేశారు. కొమరం భీమ్ దాదకు పూలమాలలు వేశారు. అనంతరం సిఐ ముత్యం రమేష్ ఆదివాసీలకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి ఆరాధకులు అని కొనియాడారు. ఆదివాసీ నాయకులు ఉయిక శంకర్, కొర్స నర్సింహా మూర్తి, వాసం నాగరాజు, పూనెం రాంచదర్, సిద్దబోయిన సర్వేశ్వర్ రావు, పూనెం ప్రతాప్, పూనెం సాయి, చింత సమ్మయ్య, చింత సర్వేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పైన దమనకాండ కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ కగార్ పెట్టి ఆదివాసీల పైన మారణకాండ కొనసాగిస్తున్నారని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. ఆదివాసీలు తరాలుగా కాపాడిన సహజ సంపదను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొళ్లగొడుతున్నాయని ఆదివాసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజ సంపద పైన సర్వ హక్కులు ఆదివాసీలకే ఉన్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెసా గ్రామ సభలను నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే 20230 గనుల్లో నుండి సహజ వనరులను తోడేస్తున్నారని అన్నారు. 70 శాతం బొగ్గు ఐదో షెడ్యూల్ ప్రాంతం నుండి వెళ్తు తోందని అన్నారు. ఆపరేషన్ కగార్ కాదని ఆపరేషన్ ఆదివాసీలు అని నాయకులు అన్నారు. ఐదో షెడ్యూల్ ప్రమాదం లో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశాన్ని ఆర్థికంగా ఆదుకునేది ఆదివాసీ సంపదే అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూల వాసుల పైన ముప్పేట దాడులు చేస్తున్నా న్యాయస్థానాలు, మేధావులు మౌనం వహిస్తున్నారని విమర్శించారు. ఆదిమ తెగల్లో నీరక్షారాష్యత, నిరుద్యోగం శరవేగంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జి ఓ నె. 3 తక్షణమే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదనారు. పాలకులు ఆదివాసీలను ఓటు వేసే యంత్రాలూగానే చూస్తున్నారని అన్నారు. కొమరం భీమ్ విగ్రహం నుండి ప్రధాన రహదారి పైన భారీ ప్రదర్శన చేశారు. స్వయం పాలన ప్రకటించాలని నినాదాలు చేశారు. సాంప్రదాయ కొమ్ము నృత్యాలతో ప్రదర్శన చేశారు. వలస గిరిజనేతరులు ఏజెన్సీ వదిలి పోవాలని నినాదాలు చేశారు. రెండు గంటల పాటు ప్రధాన రహదారి పైన వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నాయకులు పూనెం ప్రతాప్, పర్శిక సతీష్, సోమరాజు, రేగా గణేష్, తురస చంటి, యాసం రాజు, ఉపాధ్యాయులు పాయం నాగేశ్వరావు, ఎట్టి బాబురావు, బుజంగా రావు, పసుల సూర్యల నారాయణ, అందరావు, ప్రణవి, భవాని, అంగన్వాడీ ఉద్యోగులు వేలాది మంది ఆదివాసీలు పాల్గొన్నారు.





## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 09 :**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శనివారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా చెల్లెళ్లు అన్నలకు,అక్కలు తమ్ముళ్లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రతి సంవత్సరం లాగానే పండుగను ఘనంగా సుఖ సంతోషాలతో జరుపుకున్నారు

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 09 :**

తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పులిగిళ్ల రాములు ఇటీవల అనారోగ్యంలో మృతిచెందగా వారి కుటుంభ సభ్యులకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో మృతిని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు 50 కిలోల బియ్యాన్ని శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేడిపల్లి ఆగభూషి,మండల పార్టీ యూత్ ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి , పులిగిల్ల రమేష్ పాల్గొన్నారు.

## కమిషనర్ స్వామినాయక్ కు రాఖీ కట్టిన మాజీ కౌన్సిలర్ సరస్వతీ




**జయభేరి, మేడ్చల్ :**

నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష.. అంటూ మహిళలు ఆనందంగా జరుపుకునే రక్షబంధన్ వేడుకను శుక్రవారం బీజేపీ మహిళమోర్చా ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వామినాయక్, మున్సిపల్ సిబ్బందికి మాజీ కౌన్సిలర్ అమరం సరస్వతీ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అమరం సరస్వతీ మాట్లాడుతూ సమాజంలో అధికారులే ప్రజలకు రక్ష అని అధికారులు ప్రజలకు మంచి పరిపాలన అందించి రక్షగా ఉండాలని సూచించారు. రోజు పాలన విధిలో బిజీబిజీగా ఉండే అధికారులకు మహిళలు రాఖీ కట్టడంతో మున్సిపల్ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, నర్సింహారెడ్డి, వినయ్, నవాణిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఉత్సవాలు




**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు, విద్యార్థినీలు తమ గిరిజన సంప్రదాయాన్ని ఉట్టిపడేటట్టుగా నాట్య గాన ప్రదర్శనలు చేస్తూ, అధ్యాపకులు వ్యాస, ఉపన్యాస, ఫ్లోర్ ఆర్ట్, డ్రాయింగ్, ఫాన్సీ డ్రెస్సింగ్ తదితర పోటీలు నిర్వహిస్తూ ఘనంగా జరుపుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం హరిప్రియ తెలియజేసినారు.

## బస్సులలో ప్రయాణం చేద్దామంటే ఏడుపు వస్తుంది




**జయభేరి, దేవరకొండ :**

దసరా, సంక్రాంతి కి టికెట్స్ రేట్ పెంచడం కాస్తవరకు సరైనదే , కానీ రాఖీ కి బస్ టికెట్స్ రెట్లు పెంచాల్సిన అవసరం ఏముంది ఇప్పటివరకు రాఖీ పండగకు బస్ టికెట్ రేటు పెంచడం చూడలేదు, ఇప్పుడు చూడాల్సి వస్తుంది,ఇలానే ఉంటే రేపు 16వ తారీఖు కృష్ణష్టమి కి, 27వ తారీఖు వినాయక చవితి కి, కూడా ఇలానే బస్ టికెట్స్ రేట్స్ పెంచేలా ఉన్నారు... పండగ సెలవుల తర్వాత ఊరు విడిచి పట్టణానికి వెళ్లాలంటే ఏడుపు వస్తది, ఇప్పుడు పండగకు ఉరికి వెళ్ళాలన్న ఏడుపు వచ్చేలా ఉంది, టికెట్ రేట్లకు. 150కిలోమీటర్లకు 430రూపాయలా... ఇలానే అందరి మతాల వారి పండగలకు ఇలానే ఛార్జీలు పెంచే దమ్ము దైర్యం ఉందా ఇక్కడ కులాల,మతాల వారిగా ప్రజలను విడదీసి రెచ్చగొట్టేది ఎవరు హిందువులు అంటే ఇంత చులకనా RTC వారికి అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పరవాడలో టివిఎస్ షోరూం ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి అప్పలనాయుడు.

**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం పరవాడ అఖిల ఏజెన్సీస్ సమీపంలో విశాఖ టివిఎస్ వారు నూతనంగా మరో టివిఎస్ టూ వీలర్ బ్రాంచి ను ఏర్పాటు చేసారు. టివిఎస్ యాజమాన్యం ఆహ్వానం మేరకు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి,యువనేత బండారు అప్పలనాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి టివిఎస్ షోరూం ను రిబ్బన్ కత్తిరించి శనివారం ప్రారంభోత్సవం చేసారు.ఈ సందర్భంగా షోరూంలో ఉన్న టివిఎస్ టూ వీలర్ వెహికల్స్ ను పరిశీలించి వాటి ఫీచర్స్ ను షోరూం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. టూ వీలర్స్ లో టివిఎస్ షోరూం ప్రత్యేకంగా ప్రాధాన్యతను సంతరించుకుందని, లేటెస్ట్ టెక్నాలజీతో సరికొత్త ఫీచర్స్ తో వాహనదారులు ఆకర్షితులయ్యేలా వెహికల్స్ ను లాంచ్ చేస్తూ పరవాడలో నూతనంగా ప్రారంభించిన షోరూంలో అత్యధిక వెహికల్స్ అమ్మకాలు జరిగి లాభాల బాటలో పయనించాలని యువనేత అప్పల నాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు, తెదేపా సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టారు,తెదేపా నాయకులు పైల రామచంద్రరావు,పైల చిన అక్కునాయుడు, మేడిశెట్టి బాలాజీ నాయుడు, లోకిరెడ్డి అభి నాయుడు, పైల ప్రసాదు, బోజింగి అప్పల నాయుడు, బండారు శంకర్, టివిఎస్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ధరాత్రి కత్తితో దాడి

**జయభేరి, కుత్బుల్లాపూర్ :**

పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి కొందరు కత్తులతో హల్చల్ చేసారు. బిస్త్రో మండి వద్ద బిర్యానీ కోసం కొందరు వ్యక్తులు వచ్చారు. తూముకుంట కు చెందిన ఓ వ్యక్తి వంశీ గౌడ్ అనే వ్యక్తి కారు మీద మూత్రం చేశాడని ఇద్దరి మధ్య గొడవ జరిగిది. గొడవలో వంశీ గౌడ్(27) అనే వ్యక్తి చేతికి కత్తి గాయం అయింది. అర్ధరాత్రి శబ్దాలు వినిపించడంతో స్థానికులు భయంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. గాయపడిన వ్యక్తికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స జరిపించారు.

## ఘనంగా గాయత్రీ యజ్ఞం

- ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది

**జయభేరి, కొండమల్లేపల్లి :**



అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శాంతి కుంజ్ హరిద్వార్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి లో శనివారం గాయత్రీ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయం వద్ద నిర్వహించిన ఈ గాయత్రీ ఐదు కుండలీల యజ్ఞ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మండల పద్మశాలి సంఘం నాయకులు యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆలయ పురోహితులు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ఆ ధర్మం మనల్ని రక్షిస్తుందని అన్నారు. రాఖీ పౌర్ణమి రోజు శనివారం గాయత్రీ యజ్ఞాన నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ప్రతి నెలలో పౌర్ణమి రోజు శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆలయంలో గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహిస్తామన్నారు. లోకా సమస్త సుఖినోభవంతు అని ప్రతిరోజు పూజించేది హిందువులు మాత్రమేనని హిందూ ధర్మం చాలా గొప్పది అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సత్ప్రవర్తన, భక్తి భావాన్ని నేర్పించాలన్నారు. భగవద్గీత గ్రంథాన్ని పఠనం చేయించాలని సూచించారు. ఆలయాలలో జరిగేటటువంటి భక్తి కార్యక్రమాలలో తమవంతుగా హిందువులందరూ పాల్గొనాలన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. ఈ కార్యక్రమంలో అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శాంతి కుంజు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఎరువుల కోసం చెప్పులను క్యూలైన్

- పోలీసుల రంగ ప్రవేశంతో చెప్పులను తొలగించి రైతులను వరుసలో నిలబెట్టి బస్తాల పంపిణీ

**జయభేరి, సైదాపూర్ :**





కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెనుకేపల్లి గ్రామంలో యూరియా ఎరువులు కోసంపడరాన్నిపాట్లుపడుతున్నారు, రైతులు యూరియా కోసం వేకువ జాము నుంచి స్థానిక గోదాం వద్ద నిరీక్షిస్తున్నారు. వెనుకేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు ఉదయమే 6 వేచి చూడగా వచ్చిన యూరియా సగంలోడు ఉన్నందునరైతులు పెద్ద పెద్ద సంఖ్యలో క్యూ లైన్ లో నిలబడ్డారు 10 గుంటలు 20 గుంటలు ఉన్న రైతులకు రెండు బస్తాలు 10 ఎకరాలు ఉన్న రైతులకు కూడా రెండు బస్తాలే ఇస్తున్నారు గత ప్రభుత్వంలో ఇలాంటి యూరియా కొరతఎప్పుడు కనబడలేదు ఇప్పుడు యూరియా కొరత ఉండడం వలన రైతులు ఆందోళన పడుతున్నారు. కేవలం సగం లోడు యూరియా మాత్రమే వచ్చిందన్న సమాచారం రావడంతో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో గోదాం వద్దకు తెల్లవారుజామునే చేరుకున్నారు. అయితే రైతులు చేరుకునే సమయానికి గోదాం తీయకపోవడంతో స్థానిక రైతులు తమ చెప్పులను వరుసలో పెట్టి అక్కడే నిరీక్షిస్తున్నారు. రైతులకు సరిపడా ఎరువులను అందించాలని ఈ విషయంలో అధికారులు తక్షణం స్పందించాలని కోరుతున్నారు. మండల వ్యాప్తంగా యూరియా కొరత వేధిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎరువుల కొరత తీర్చలని అన్నదాతలు కోరుతున్నారు. అనంతరం సొసైటీ సిబ్బంది స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వెంటనే సొసైటీ గోదాం వద్దకు వచ్చి క్యూలైన్లో చెప్పులను తొలగించి క్యూ పద్ధతిలలో రైతులను నిలబెట్టి సొసైటీ సిబ్బంది సూచన మేరకు ఒక్కొక్క రైతుకు రెండు బస్తాలు ఇవ్వడం వలన రైతుల్లో అసంతృప్తి నిరాశ ఎదురైంది.





## నిరుపేదలకు సీఎం సహాయ నిధి

■ 2,50,000 LOC మంజూరు చేసిన మంత్రి గడ్డం వివేక్

జయభేరి, భీమారం :

తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్, పరిశ్రమల మంత్రి గడ్డ వివేక్ వెంకటస్వామి నిరుపేద మహిళా సెగ్యం లక్ష్మీ భర్తపేరు బొందయ్య, అపరేషన్ కొరకు సీఎం సహాయ నిధి నుండి 2,50,000/ LOC మంజూరు చేశారు. భీమారం మండల నాయకుడు కొక్కుల నరేష్, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికీ తీసుకెళ్లగా అత్యవసర సమయంలో ఉన్న సెగ్యం లక్ష్మీ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్నారు అని తెలపగానే స్పందించినందుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెగ్యం రాజం, కోట రమేష్, ఆవిడపు మహేష్, జరుపుల రమేష్, పుట్ట కుమార్ లు పాల్గొన్నారు.



అన్నచెల్లెళ్లు, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్ష బంధన్ రాఖీ పండుగ సందర్భంగా ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డికి తమ సోదరిమణులు, 25వ డివిజన్ సోదరీమణులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

జయభేరి, మేడిపల్లి


## సింధూర్ అపార్ట్మెంట్స్ ను పర్యటించిన ఎమ్మెల్యే

■ సర్వీస్ రోడ్డు వెడల్పు పరిష్కారం చూపిస్తామని హామీ




జయభేరి, ఎల్బీనగర్ :

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్.పీ.టీ.మార్కెట్ వెనుక ఉన్న సింధూర్ అపార్ట్మెంట్ వాసుల కోరిక మేరకు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో అపార్ట్మెంట్ వాసులతో కలిసి పర్యటించే సమయంలో అపార్ట్మెంట్ వాసులు పలు సమస్యలను ఎమ్మెల్యేకి ప్రస్తావించారు. అనంతరం అపార్ట్మెంట్స్ లో ఉండే సోదరీమణులు రాఖీపండుగ సందర్భంగా ఎమ్మెల్యేకి రాఖీ కట్టి రక్షాబంధన్ పండుగ జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్వీస్ రోడ్డు వెడల్పు విషయంలో అధికారులతో చర్చించి తగు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ట్రాఫిక్ విషయంలో పోలీస్ అధికారులతో మాట్లాడడం జరుగుతుంది అని అన్నారు. అలాగే డ్రైన్స్, మంచినీటి కనెక్షన్ విషయంలో జలమండలి అధికారులు పిలిపించి తగు పరిష్కారం చేస్తామని అన్నారు. అలాగే ట్రాన్స్ఫార్మర్స్ తరలింపు విషయంలో మీ యొక్క అపార్ట్మెంట్ సభ్యుల నిర్ణయం మేరకు ఎక్కడ పెట్టాలో చెపితే అక్కడకు తరలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, బాలరాజు గౌడ్, నాగేష్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, ఉంద్రాతి రవి, సతీష్, సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షానికి భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ పగిలి..



జయభేరి, హయత్ నగర్ :

హయత్ నగర్ జాతీయ రహదారికి అనుకొని ఉన్నటువంటి నేతాజీ కాలనీ ముఖద్వారం వద్ద (బావార్చి ఎదురుగా) ఇవాళ సాయంత్రం కురిసిన భారీ వర్షానికి భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ పగిలి దాదాపు అర్ధరాత్రి 12 గంటల సమయంలో జాతీయ ప్రధాన రోడ్డు మార్గం కుంగిందని సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హుటాహుటిన ఘటన స్థలాన్ని పరిశీలించి, అటువైపు నుంచి ఎలాంటి వాహనాలు వెళ్లకుండా భారీ గేట్స్ ఏర్పాటు చేయించడం జరిగినది. అదేవిధంగా వారితో పాటు ఘటన స్థలాన్ని పరిశీలించిన జలమండలి అధికారి DGM రాజ్ గోపాల్, జీవన్ అన్న మిత్రబృందం సభ్యులు పాండాల శ్రీధర్, శ్రీకాంత్, జాతీయ రోడ్డు విస్తరణ అధికారులు, జలమండలి సూపర్వైజర్ బాలు తదితరులు.

# మధ్యతరగతి ప్రజలకు మెడిసిటీ గ్రూప్ హాస్పిటల్స్ అత్యాధునిక సేవలు

జయభేరి, మేడ్చల్ :



మేడ్చల్ ప్రాంతంలో మొట్ట మొదటి వాస్కులర్ సర్జరీ విభాగాన్ని అందుబాటులోనికి తెచ్చిన మెడిసిటీ గ్రూపు ఆఫ్ హాస్పిటల్స్ అనుబంధ మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధునాతన సూపర్ స్పెషాలిటీ సర్వీసులను మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వారు తమ అనుబంధ మెడినోవా హాస్పిటల్, మేడ్చల్ ద్వారా మరింత చౌక ధరల్లో అందించబోతోంది. మేడ్చల్ ప్రాంతంలో మూడు దశాబ్దాలుగా ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న మెడినోవా ఇపుడు మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ లో భాగస్వామి.

ఈ సందర్భంగా నేడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మెడిసిటీ సీఈఓ శ్రీ ఇనిష్ మెర్చంట్ మాట్లాడుతూ "ఇప్పటివరకు సూపర్ స్పెషాలిటీ చికిత్సల కోసం రోగులు హైదరాబాద్ నగరానికి వెళ్లాల్సి వచ్చేది, కానీ ఇప్పుడు మెడ్చల్‌లోనే అడ్వాన్స్డ్ కాథ్ ల్యాబ్‌తో కార్డియాలజీ, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, యూరాలజీ, న్యూరాలజీ, వాస్క్యులర్ సర్జరీ, న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ వంటి అన్ని సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి రానున్నాయి అని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో ప్రొఫెసర్ కె శివరామకృష్ణ, ప్రెసిడెంట్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరములుగా మేడ్చల్ పరిసర ప్రాంతాల ప్రజలకు మెడిసిటీ హాస్పిటల్ సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాంత అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెడిసిటీ గ్రూపు ఆఫ్ హాస్పిటల్స్ మెడినోవాను అత్యంత ఆదునిక మల్టీ స్పెషాలిటీ సేవలను అందుబాటైన ధరలలో అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని, ఈ సదుపాయాలను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. అటు పిమ్మట జాతీయ వాస్క్యులర్ డే సందర్భంగా, మెడిసిటీ గ్రూప్ వాస్క్యులర్ సర్జరీ విభాగాన్ని డాక్టర్ సత్యేంద్ర రామ్‌నాథ్, వాస్క్యులర్ & ఎండోవాస్క్యులర్ సర్జన్ ఆధ్వర్యంలో ప్రారంభించింది. మేడ్చల్ పట్టణ ప్రాంతంలోనే మొట్టమొదటి వాస్కులర్ సర్జరీ విభాగాన్ని హాస్పిటల్ లో చికిత్స పొందిన చేగుంట మండలం, కర్నాలపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు కుమ్మరి లక్ష్మి చేతుల మీదుగా నేడు రోగులకు అందుబాటులోనికి వచ్చింది.

దీనిపై డాక్టర్ సత్యేంద్ర రామ్‌నాథ్ మాట్లాడుతూ "వాస్క్యులర్ సర్జరీ విభాగం ద్వారా డయాబెటిక్ ఫుట్ గ్యాంగ్రీన్, వరికోస్ వెయిన్స్, కిడ్నీ డయాలిసిస్ ఫిస్టులా సర్జరీలు, స్ట్రోక్ రాకుండా క్యారొటిడ్ సర్జరీల ద్వారా నైపుణ్యం కలిగిన వైద్య సేవలు ఇవ్వగలగుతాము. ఇప్పటి వరకు ఈ సేవలు సెమీ అర్బన్ ప్రాంతాల్లో అందుబాటులో లేవు. కానీ ఇప్పుడు డయాబెటిక్ పేషెంట్ల కాళ్లను తొలగించాల్సిన అవసరం లేకుండా రక్తప్రసరణను పెంచే ఇంటర్వెన్షన్ల ద్వారా అవి రక్షించబడతాయి. డయాలిసిస్ రోగుల కోసం ఫిస్టులాలను ఎక్కువ కాలం కాపాడే అవకాశముంది. అదేవిధంగా బ్రెయిన్ స్ట్రోక్ పునరావృతిని క్యారొటిడ్ సర్జరీల ద్వారా నివారించవచ్చు. ఇది మెడికల్ ఫీల్డ్‌లో కొత్త దిశగా ముందడుగు" అని తెలిపారు. ఇలా ఏర్పాటైన ఈ ప్రత్యేక వాస్కులర్ సర్జరీ విభాగంలో జాతీయ వాస్కులర్ డేను పురస్కరించుకొని ఆగష్టు నెలంతా ఉచిత కన్సల్టేషన్ ను ఇస్తున్నట్లు హాస్పిటల్ ప్రకటించింది. అంతే గాకుండా డాప్లర్ పరీక్షను కూడా ఉచితంగా నిర్వహించనున్నారని తెలిపింది. మెడిసిటీ గ్రూప్ - మెడినోవా హాస్పిటల్, మెడ్చల్ ప్రజల ఆరోగ్యం కోసం నూతన వైద్య సేవలతో అంకితభావంతో ముందుకు సాగుతోందని హాస్పిటల్ ప్రకటించింది. ఈ కార్యక్రమాలలో శ్రీ ఐనిష్ మర్చంట్, CEO, మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ - ప్రొఫెసర్ కె శివరామకృష్ణ, ప్రెసిడెంట్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ - డా. సత్యేంద్ర రామనాథ్, వాస్కులర్ సర్జన్, మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ - డా సల్మాన్, సెంటర్ హెడ్, మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ - డా. సి గీత, డైరెక్టర్, మెడికల్ అడ్మినిస్ట్రేషన్, మెడిసిటీ హాస్పిటల్, ఘన్ పూర్ లతో పాటూ మెడిసిటీ హాస్పిటల్ వైద్యులు డా. సోనియా రెడ్డి, డా కార్తిక్, డా మనోజ్, డా నితేష్, డా. క్రాంతి, డా. మురళిమనోహర్ రెడ్డి ల తో పాటూ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర

■ అడ్డగూడూరు మండల యువజన అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి

జయభేరి, అడ్డగూడూరు :



ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో యువజన కాంగ్రెస్ పార్టీ ముఖ్యపాత్ర పోషించిందని అడ్డగూడూర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి అని అన్నారు జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అడ్డగూడూర్ పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి యువజన కాంగ్రెస్ జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ వల్ల ఒక సామాన్య కార్యకర్త కూడా ఎన్నికల ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే కల్పిస్తుంది అనిఅన్నారు.

ప్రభుత్వ ఏర్పాటులో యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించిందని, కార్యకర్తల కష్టం చాలా ఉంది అని రానున్న రోజుల్లో అందరికీ సముచిత న్యాయం జరిగేలా పార్టీ నిర్ణయాలు ఉంటాయని ఆయన అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు పెద్ద ఎత్తున టికెట్లు పార్టీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంబట్ల రవీందర్రావు, గూడెపు పాండు, కడారి రమేష్ , మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి చెడె మహేందర్, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చేడే అంబేద్కర్, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారిశెట్టి మల్లేష్, తుంగతుర్తి నియోజవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పూలపెల్లి రాజశేఖర్ రెడ్డి, ఎలుక సైదులు, మహమ్మద్ షకీల్, ఇలేందర్ యాదవ్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపలుపుల వరుణ్ సుతారపు నరేష్ , మందుల వెంకటేష్, పయ్యవుల సాయి, నాగులపల్లి శ్రీధర్, నాగులపల్లి మధు, మైనారిటీ సెల్ జిల్లా నాయకులు షేక్ సమీర్ భాయ్, బండి అరుణ్, మైనారిటీ సెల్ నాయకులు మహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని నెంబర్ వన్

జయభేరి, విజయవాడ, ఆగస్టు 9 :




సొంతంగా అక్కలు, చెల్లెళ్లు లేకపోయినా మంగళగిరి మహిళలు అక్కాచెల్లెళ్లు అని విద్య, ఐటీశా మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. రక్షాబంధన్ సందర్భంగా తనకు రాఖీ కట్టిన మహిళల ఆశీస్సులు తీసుకున్నారు. నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చారు. "ఈరోజు మీరంతా రాఖీకట్టి నాకు అందించిన ఆశీస్సులు కొండంత బలాన్నిచ్చాయి, మీ ఆశీస్సులతో మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెం.1గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను" అని మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన మహిళలు ఉండవల్లి నివాసానికి వచ్చి మంత్రి లోకేష్‌కు రాఖీలు కట్టి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... "మంగళగిరి ఆడబిడ్డలందరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. 2019 ఎన్నికల్లో నేను తొలిసారిగా పోటీ చేసినపుడు 5,300 ఓట్లతో ఓటమి చెందాను.

అప్పుడు నా రాజకీయ ప్రత్యర్థులు నన్ను విమర్శించడమేగాక కొడుకును గెలిపించుకోలేక పోయావంటూ చంద్రబాబును కూడా అవమానించారు.

అయితే ఓడిన చోటే గెలవాలన్న పట్టుదలతో పని చేశాను. సొంత నిధులతో 26 అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేసి మీ అందరి అభిమానాన్ని చూరగొన్నాను. గతేడాది జరిగిన ఎన్నికల్లో మంగళగిరిలో నన్ను రాష్ట్రంలోనే 3వ అతిపెద్ద మెజారిటీతో గెలిపించి విమర్శించిన వారి నోళ్లు మూయించారు." అని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నానని లోకేష్ తెలిపారు.

"ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాను. ఆనాడు ఇచ్చిన హామీల్లో ప్రధానమైనది ప్రభుత్వ భూముల్లో నివసించే వారికి శాశ్వత ఇళ్ల పట్టాలు. తొలి ఏడాదిలోనే దాదాపు 3వేలమందికిపైగా వెయ్యికోట్ల విలువైన ఆస్తిని పంపిణీ చేసి మాట నిలబెట్టుకున్నా. త్వరలోనే మరో విడత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాను. ఇందులో ప్రధానమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజి, విద్యుత్, గ్యాస్ పైప్ లైన్ల ఏర్పాటు, 100 పడకల ఆసుపత్రి, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు వంటివి పురోగతిలో ఉన్నాయి...



## నా ఆత్మీయులకు ప్రేమతో శుభాకాంక్షలు

■ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

జయభేరి, ఘట్కేసర్ :

రాఖి పౌర్ణమి సందర్భంగా వారి సోదరులకు రాఖి కట్టిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ముందుగా ఘట్కేసర్ మునిసిపల్ పట్టణ, విలీనం అయినా గ్రామ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ... అనంతరం మాట్లాడుతూ.. శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున రక్షా బంధన్‌ను జరుపుకుంటారు. అక్కచెల్లెళ్లు, తమ అన్నదమ్ములకు ప్రేమతో రాఖీ కడుతారు. అక్క తమ్ముడు, అన్న చెల్లెళ్ల ప్రేమకు ప్రతీకగా నిలిచిన రక్షాబంధన్‌ను దేశవ్యాప్తంగా ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఈ ఏడాది 2025లో ఆగస్టు 09న రాఖీ పౌర్ణమి వచ్చింది. రక్షా బంధన్ సందర్భంగా మీ ఆత్మీయులకు ప్రేమతో ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేయండి..!

"అమ్మ తర్వాత అమ్మవి నువ్వు.. నాన్న తర్వాత నాన్నవి నువ్వు, నన్ను భుజాల మీద ఎత్తుకుని పెంచావు.. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు!"

"అమ్మలో అనురాగం, నాన్నలో ప్రేమ... కలగలిపిన బంధం ఇదని రక్షాబంధన్ శుభాకాంక్షలు."

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

■ మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్



జయభేరి, మూసాపేట్ :

రాఖీ పూర్ణిమ సందర్భంగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. డివిజన్ మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో విచ్చేసి శ్రావణ్ కుమార్ కి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి సతీమణి మహిళా సోదరీమణులకు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. రక్షాబంధన్ సోదర సోదరీమణుల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే పండుగ అని అన్నారు.



## ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చిన పెద్ది.. కారణం స్పెషల్ సాంగ్‌లో ఆ స్టార్ హీరోయిన్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తాజా చిత్రం పెద్ది. ఈ చిత్రంపై భారీ అంచనాలే ఉన్నాయి. రామ్ చరణ్ చివరిగా శంకర్ దర్శకత్వంలో వచ్చిన గేమ్ ఛేంజర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ఈ సినిమా తర్వాత చరణ్ అభిమానులు అతడి నుంచి ఓ మాస్ పాన్‌ఇండియా హిట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఉప్పెన సినిమాతో సంచలనం రేపిన దర్శకుడు బుచ్చిబాబు సానా తో కలిసి కొత్త సినిమా ప్రకటించాడు చెర్రీ. తన మొదటి సినిమాతోనే రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి పేరు తెచ్చుకున్న బుచ్చిబాబు, ఈసారి రామ్ చరణ్‌తో భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాకు పెద్ది అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. రీసెంట్‌గా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. షూటింగ్ జెట్ స్పీడ్‌తో జరుగుతుండగా, ఈ సినిమాపై పలు ఆసక్తికర రూమర్లు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాలో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నారని, అందులో చరణ్‌కు జతగా ఓ స్టార్ హీరోయిన్‌ను తీసుకున్నారన్న వార్త వైరల్ అవుతోంది. అయితే ఆమె ఎవరనేది అధికారికంగా ప్రకటించనప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం గట్టిగా వినిపిస్తున్న పేరు సమంత. "పుష్ప" లో "ఉ అంటావా మామ" అంటూ అదిరిపోయే డాన్స్ చేసి జనాన్ని ఊపేసిన సమంత ఇప్పుడు చరణ్ పక్కన స్టెప్పులు వేయనున్నట్లు ఇండస్ట్రీ టాక్. బాలీవుడ్ నుంచి హీరోయిన్ కాబోలు అని కొందరు అనుకుంటున్నప్పటికీ, టాలీవుడ్ నుండి సమంతే దాదాపుగా కన్ఫర్మ్ అంటున్నారు ఫ్యాన్స్. సమంత, రామ్ చరణ్ కాంబోలో వచ్చిన రంగస్థలం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇంతకీ ఈ స్పెషల్ సాంగ్‌కి సంగీతం అందించేది ఎవరో తెలుసా? మ్యూజిక్ మాస్ట్రో ఏ.ఆర్. రెహమాన్‌ఈ పాటను ఉత్తరాంధ్ర ఫోక్ స్టైల్ లో చిత్రీకరించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఏదైమైనా చరణ్ సమంత కాంబినేషన్ మళ్లీ స్క్రీన్ పై కనిపించనుందా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

## 'ఫౌజీ' వచ్చేది అప్పుడే!



అగ్ర హీరో ప్రభాస్ ప్రస్తుతం 'ది రాజాసాబ్' 'ఫౌజీ' చిత్రాల షూటింగ్స్‌తో బిజీగా ఉన్నారు. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందనున్న 'స్పిరిట్' సెప్టెంబర్‌లో సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఈ నేపథ్యంలో 'ఫౌజీ' సినిమా తాలూకు ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వెలువడింది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ తొలివారంలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే షూటింగ్ తుదిదశకు చేరుకుందని, మరో రెండు నెలల్లో చిత్రీకరణ మొత్తం పూర్తి కానుందని సమాచారం. స్వాతంత్ర్య సంగ్రామం నేపథ్యంలో పీరియాడిక్ వార్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద వంటి సీనియర్ నటులు ఈ సినిమాలో భాగమవుతున్నారు. ఇదిలా ఉండగా 'స్పిరిట్' సినిమా పూర్తయిన తర్వాత ప్రభాస్ 'సలార్ 2' 'కల్కి 2' చిత్రాలపై దృష్టిపెడతారని అంటున్నారు. వీటితో పాటు ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో 'బ్రహ్మారాక్షస్' సినిమా కూడా ప్రభాస్ లైనప్‌లో ఉంది



## సెగలు రేపుతూనే ఉన్నాయి..

టాలీవుడ్ పట్టించుకోకపోవడంతో తమిళం, హిందీపై ఫోకస్ చేస్తున్నారు పూజా. ఈ మధ్యే తమిళంలో సూర్యతో నటించిన రెట్రో డిజాస్టర్ కావడం పూజాకు మరో దెబ్బ. తను గ్యాప్ తీసుకోలేదని.. అలా వచ్చిందంటున్నారు ఈ బ్యూటీ. తెలుగులో ఈ మధ్యే ఓ సినిమా సైన్ చేసారు పూజా. దుల్కర్ సల్మాన్‌తో ఓ సినిమా చేస్తున్నారు.. ఈ మధ్యే సినిమా మొదలైంది. తమిళంలో చాలా బిజీగా ఉన్నారు పూజా. రజినీకాంత్ కూలీ, విజయ్ జన నాయగన్ సినిమాల్లోనూ నటిస్తున్నారు. వీటితో కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. హిందీలోనూ ఆఫర్స్ పర్లేదు. తెలుగులో ఒక్కటంటే ఒకే సినిమా చేతిలో ఉంది.. మరో రెండు చర్చల దశలో ఉన్నాయి. అందులో ఒకటిప్పుడు ఫైనల్ అయ్యేలా కనిపిస్తుంది. విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో నితిన్ హీరోగా ఓ స్పోర్ట్స్ డ్రామా రెడీ అవుతుంది. ఇందులో హీరోయిన్‌గా పూజా హెగ్డేను తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇష్క్ తర్వాత విక్రమ్, నితిన్ కాంబినేషన్‌లో రానున్న సినిమా ఇది. దుల్కర్ సల్మాన్, నితిన్ సినిమాలతో మరోసారి తెలుగులో బిజీ అవ్వాలని చూస్తున్నారు పూజా.



## బుట్టబొమ్మలా ముస్తాబైన అదితీ శంకర్

2022లో ముత్తయ్య దర్శకత్వం వహించిన "విరుమాన్" చిత్రంలో నటుడు కార్తీ సరసన కథానాయికగా నటించింది. ఈ మూవీతోనే సినీరంగంలోకి అడుగుపెట్టింది. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. అలాగే తన గ్లామర్ తోనూ ఈ భామ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంతేకాదు ఇదే సినిమాలో "మధుర వీరన్" అనే సాంగ్ పాడి సింగర్ గానూ అదరగొట్టేసింది. నటిగానే కాకుండా ప్రముఖ నేపథ్య గాయని కూడా.
2022లో తెలుగు చిత్రం 'ఘని'లో "రోమియోకు జూలియట్‌లా" పాట పాడటం ద్వారా గాయనిగా గుర్తింపు పొందింది. ఆ తర్వాత మావీరన్ చిత్రంలో.. అనేక స్టేజ్ షోలలో సాంగ్స్ పాడి ఆకట్టుకుంది. నటిగా మెప్పిస్తూనే.. మరోవైపు విమర్శలను సైతం స్వీకరిస్తుంది అదితి. ఇటీవలే ఈ చిన్నది బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన భైరవం సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో వదిలిన కొన్ని ఫోటోలు నెటిజన్స్ ను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోల్లో బుట్టబొమ్మలా ముస్తాబయింది. ఈ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

## పరదా ట్రైలర్ విడుదల.. కథపై మరింత ఆసక్తిని పెంచారుగా..!




అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం పరదా ఆగస్టు 22న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే టీజర్‌తో ఆసక్తి రేపిన చిత్ర బృందం తాజాగా ట్రైలర్ విడుదల చేసింది. ట్రైలర్ చూస్తేనే కథలోని గంభీరత, సంఘర్షణ స్పష్టంగా కనిపిస్తోంది. ఈ చిత్రం ఓ గ్రామంలో పాత సంప్రదాయాల పేరుతో ఉన్న దురాచారాల నేపథ్యంలో సాగుతుంది. ఆ గ్రామంలో ఆడపిల్లలు బయటకు మొహం చూపించకుండా, పరదా కట్టుకొని జీవించాల్సిన పరిస్థితి. అటువంటి సమాజంలో ఎదిగిన సుబ్బు పాత్రలో అనుపమ కనబడతారు. ఆ గ్రామంలో ఇంకెన్ని దురాచారాలు ఉన్నాయి? వాటిని సుబ్బు ఎలా ఎదుర్కొంది అనేది చిత్ర కథగా తెలుస్తుంది. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకునే ఎమోషన్‌తో పాటు ఇంట్రెస్టింగ్ కథతో ఉండడం సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఆచారాల ముసుగులో నలిగిపోతున్న మహిళ తన గ్రామం నుంచి తప్పించుకోవడం, ఆమెకు మరో ఇద్దరు మహిళలు తోడు కావడం.. వారి ద్వారా తన నిజమైన జీవితాన్నిఎలా కనుగొంది అనేది చిత్రంలో ఆసక్తిగా చూపించనున్నట్టు తెలుస్తుంది. ఇలాంటి గుడ్ ఫీల్ కాన్సెప్టులని ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తూ ఉంటారు. ఇక ఇలాంటి కథకి అనుపమ పరమేశ్వరన్ తోడు కావడంతో సినిమా సూపర్ హిట్ అవుతుందని అంటున్నారు. ఈ సినిమాలో మలయాళ బ్యూటీ దర్శన రాజేంద్రన్, సంగీత ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. గోపి సుందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 22న రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ చిత్రానికి ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నారు. అనుపమతో పాటు సంగీత, ఇతర మహిళా పాత్రలు కథలో కీలకంగా ఉంటాయని ట్రైలర్ చూస్తే తెలుస్తోంది. దర్శకుడు వీటిని బలంగా డిజైన్ చేసినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇది సమాజానికి సందేశాన్ని ఇచ్చే చిత్రంగా నిలవనుంది. ఆసక్తికరమైన అంశం ఏమంటే, దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ కూడా సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు. అయితే, ఆయన పాత్రకు సంబంధించిన వివరాలు ఇంకా బయటకు రాలేదు, అది సస్పెన్స్‌గా ఉంచారు. గోపీ సుందర్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు మంచి బలాన్నిచ్చింది. విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. కథ, మేకింగ్ పరంగా సినిమాకు మంచి కంటెంట్ ఉంది. ఇప్పటికే చిత్రబృందం ప్రమోషన్స్ ప్రారంభించింది. పబ్లిసిటీపై మరింత ఫోకస్ పెడితే, ఈ సినిమాను థియేటర్లకు మరింత మంది ప్రేక్షకులు ఆకర్షించే అవకాశం ఉంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com